ప్రజల చేతిలో

www.ayudamdaily.com

ఆయుధం

The Common People's Voice

మంగళవారం | నవంబరు 10, 2026 | సంపుటి : 7 | సంచిక : 134 | పేజీలు : 2



పదేండ్లలో ఎట్లుండే.. మూడేండ్లలో ఎట్లున్నది?

కరువు హెచ్చరికలు ఉన్నా సీఎంకు సోయి లేదు

- కమీషన్లపై ఉన్న శ్రద్ధ కాళేశ్వరం మీద లేదు
- పదేండ్లు నిజాయితీగా ప్రజలకు సేవ చేశాం
- భూదందాలు, బెదిరింపులు తప్ప నువ్వు చేసిందేమీ లేదు
- మమ్మల్ని పాతడం కాదు.. ఇసుక దందాల సాక్షిగా నిన్ను పాతరేస్తాం
- సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి ఫైర్



మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. పది ఏండ్ల ప్రభుత్వం లోపల కేసీఆర్ హయంలో ఏం చేయలేదని అంటున్నాడు రేవంత్ రెడ్డి. నేను మూడు ఏండ్లలో అన్ని చేశాను అంటున్నాడు.. పదేండల్లో తెలంగాణ ఎట్ల ఉండే.. ఇప్పుడు మూడు ఎండల్లో తెలంగాణ ఎట్ల ఉన్నది ఒక్కసారి చూస్కోవాలని హితవు పలికారు. మూడేండ్లలో భూదందాలు, బెదిరింపులు తప్ప చేసిందేమీ లేదన్నారు. కరువుపై ముందస్తు హెచ్చరికలు ఉన్నా సీఎంకు సోయి లేదని విమర్శించారు.

హైదరాబాద్, ఆయుధం:

మహారాష్ట్రలో ఆనాడు ప్రభుత్వం ఎస్సారెస్పీ నీళ్లు రాకుండా కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పోరాటం చేసి కేసుల పాలయ్యామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గుర్తు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

సుప్రీం కోర్టు వరకు వెళ్లి తెలంగాణకు నీళ్లు తెచ్చామన్నారు. 'నీళ్ల కోసం పాదయాత్ర చేసిన చరిత్ర మాది. తెలంగాణ కోసం స్వంత ఖర్చుల తో ఢిల్లీకి ప్రత్యేక రైళ్లు ప్రయాణం చేసిన చరిత్ర మాది. నువ్వు యేసైనా నీళ్ల కోసం పోరాటం చేసావా ? నీ చరిత్ర అంతా మాకు తెలుసు. నీ మీద ఉన్న కేసులన్నీ ప్రజల కోసం పోరాటం చేసిన కేసులు కాదు..? నీ మీద కేసులన్నీ వ్యక్తిగత కేసులే'' అని సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించారు.

''ఆర్.టీ.ఐ.చట్టాన్ని అడ్డం పెట్టుకొని దందాలు చేశావని.. నారాయణగూడ ఫ్లైఓవర్ క్రింద మిస్టర్ అండ్ ప్రింటింగ్ ప్రెస్ తో నీ జీవితం స్టార్ట్ అయింది. కనీసం ప్రింటింగ్ ప్రెస్ కిరాయి కట్టకపోతే ఓనర్ కోర్టు ద్వారా నోటీసులు ఇచ్చి నిన్ను ఖాళీ చేయించారు. ఎంతసేపు నీ పోరాటం, ఆరాటం భూదందాలు, ల్యాండ్ మాఫియా, బెదిరింపులు ఇది నీ చరిత్ర'' అని విమర్శించారు.

''మాది ఒక రైతు కుటుంబం. మా తాతల తండ్రుల నుంచే మేము భూస్వాములం. మేము నీలాగా చదువుకోకపోవచ్చు కానీ, నీతిగా నిజాయితీగా ప్రతికి ప్రజలకు సేవ చేస్తున్నాము.నీలాగా దొంగ చదువుల చదివి,దొంగ సర్టిఫికేట్లు పెట్టుకోలేదు. నీ బ్రోకర్ మాటలకు, చేష్టలకు ఇదే లాస్ట్ వార్నింగ్. రాజకీయంగా నిన్ను బొంద పెట్టడం ఖాయం. మమ్మల్ని ఇసుకలో పాతడం కాదు. మెడిగడ్డ సాక్షిగా నువ్వు చేస్తున్న ఇసుకదందాల సాక్షిగా నిన్ను ఆ ఇసుకలోనే తొవ్వి పాతరేస్తామ్ తస్మాత్ జాగ్రత్త. కరువు తప్పదని ముందస్తు హెచ్చరికలు ఉన్నాయి నీకు సోయి లేదా. కమీషన్లు మీద ఉన్న శ్రద్ధ కాళేశ్వరం జలాల మీదలేదు. మా పార్టీ MLAల వ్యక్తిగత విమర్శలు చేస్తున్న దద్దమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం కేసీఆర్ మీద ఉన్న కక్షతోనే తెలంగాణను ఎండబెట్టావు. 750 టీఎంసీల నీరు దిగువకు పదిలేశావ్. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చిద్దాం అంటున్నావ్ కదా.. నాలుగు గోడల మధ్య ఎందుకు ప్రజల మధ్యకు వస్తే జనం తంతారనా.?'' అని నిలదీశారు.

''నువ్వు చేసిన ద్రోహం వల్ల తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు. నీకు కొడంగల్ తప్ప రాష్ట్రం లో ఏ నియోజకవర్గం కంటికి కనిపించడం లేదు. నీ సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిన్ను అసహ్యించుకున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు చేసే విమర్శలకు ముందు సమాధానం చెప్పు. రైతులు వరి వేయొద్దు అంటున్న ఈ చేతకాని ముఖ్యమంత్రి ప్రాజెక్టులు అన్ని ఖాళీ అయ్యాయి అంటున్నాడు.. (మిగతా 2 లో..)

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ

- కొడంగల్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- దంపతులకు నూతన వస్త్రాలు
- టపాసులు కాల్చి సంబురాలు

కొడంగల్, ఆయుధం:

ఒకవైపు దీపావళి పర్వదినం. మరోవైపు జన్మదినం. ఈ రెండు శుభసందర్భాల జ్ఞాపకంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగను జరుపుకున్నారు. కొడంగల్ మండలం పర్సాపూర్ గ్రామంలో గోరిపల్లి సుమిత్ర, శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ శుభ సందర్భంగా దంపతులకు ముఖ్యమంత్రి నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం వారింట్లోనే సన్నబియ్యంతో వండిన భోజనాన్ని స్వీకరించారు. ముఖ్యమంత్రి తో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సన్నబియ్యం భోజనం చేశారు.

ఆ తర్వాత అక్కడ సీఎం చుట్టూ చేరుకున్న పిల్లలు టపాసులు కాల్చగా ముఖ్యమంత్రి వారితో కలిసి "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిల్లలందరికీ పెన్నులను బహూకరించారు.



హైదరాబాద్‌లో పెరిగిన వాయు కాలుష్యం

- ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 160 పాయింట్లుగా నమోదు

హైదరాబాద్, ఆయుధం: హైదరాబాద్ నగరంపై దీపావళి పండుగ ప్రభావం పడింది. పలుచోట్ల పెద్దఎత్తున బాణాసంచా కాల్చడంతో నగరంలో గాలి కాలుష్యం ఒక్కసారిగా పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో వాయు నాణ్యత మరింత పడిపోయింది. ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) 160 పాయింట్లుగా నమోదైంది. ఇది అనారోగ్యకరమైన సూచీ అని నిపుణులు చెబుతున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ కుటుంబ సభ్యులకు ఎంపీ కావ్య పరామర్శ

రఘునాథపల్లి, ఆయుధం: మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు బొల్లం అజయ్ ఇటీవల మృతి చెందడంతో, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సోమవారం వారి నివాసానికి చేరుకుని బొల్లం అజయ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి ధైర్యం చెప్పారు. అజయ్ మృతి పట్ల ఎంపీ విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొల్లం పద్మ, స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి, అజయ్ కుటుంబ సభ్యులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

పాత ఏపీఐలను వెంటనే తొలగించండి

- హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్, ఆయుధం: ఏఐ ఆధారిత సైబర్ దాడులు జరుగుతున్న తరుణంలో మరింత అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, క్విక్ కామర్స్ సంస్థలను హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు భద్రతా వ్యవస్థల్ని బలోపేతం చేయాలన్నారు. థర్డ్ పార్టీ మాడ్యూళ్లు, ఏపీఐ సేవలకు పటిష్ఠ రక్షణ కల్పించాలన్నారు. ''పాత సాఫ్ట్‌వేర్లు, భద్రత లేని ఏపీఐలతో సైబర్ ముప్పు పొంచి ఉంది. సైబర్ నేరగాళ్లు ఏఐ ఏజెంట్లతో ఆర్థిక సంస్థల నెట్‌వర్క్‌లలో లోపాలను గుర్తిస్తున్నారు. పేమెంట్ ఏపీఐల ద్వారా మ్యూల్ ఖాతాల్లోకి నిధులు మళ్లిస్తున్నారు. అందువల్ల వినియోగంలో లేని పాత ఏపీఐలను వెంటనే తొలగించాలి. నగదు విడుదల చేసే వ్యవస్థలకు పటిష్ఠ భద్రత కల్పించాలి. అసాధారణ లావాదేవీలను గుర్తించేలా పరిమితులు విధించాలి. నగదు బదిలీకి ముందు పూర్తి స్థాయి కేవైసీ తప్పనిసరి చేయాలి. భారీ లావాదేవీలకు ఉన్నతాధికారుల ఆమోదం తప్పనిసరి చేయాలి.సైబర్



దాడులను ఎదుర్కొనేందుకు రెడ్ టీమ్ మాక్ డ్రిల్ నిర్వహించాలి. ఐటీ, సైబర్ భద్రతా బృందాలు సమన్వయంతో పని చేయాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి. cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలి'' అని సజ్జనార్ సూచించారు.



ప్రజావినతులకు పరిష్కారం చూపాలి

- అదనపు కలెక్టర్లు సి.హెచ్.మహేందర్ జి, ఎం.సంపత్ రావు

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల గుర్తింపు

- బాధితులకు అప్పగింత


హనుమకొండ, ఆయుధం: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన హనుమకొండ పోలీసులు, సోమవారం 5 సెల్‌ఫోన్లను వాటి యజమానులకు తిరిగి అప్పగించారు. హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే సీఐఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఏసీపీ నరసింహారావు, హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్, సీఐఐఆర్ పోర్టల్ నిర్వాహకుడు కానిస్టేబుల్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో జనగణనకు నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్, ఆయుధం: రాష్ట్రంలో జనగణనకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు రాష్ట్రంలో జనాభా లెక్కల సేకరణ జరగనుంది. మార్చి 1 నుంచి 5 వరకు రివిజినల్ రౌండ్ నిర్వహిస్తారు. జనవరి 10 నుంచి 24 వరకు యాప్, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానంలో ప్రజలే స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో మే 11 నుంచి జూన్ 9 వరకు మొదటి విడతలో ఇళ్ల గణన పూర్తయింది. రెండో విడతలో జనాభా లెక్కల సేకరణ కోసం ఇప్పటికే సన్నాహక సమావేశాలతో పాటు సిబ్బంది నియామకం, శిక్షణ ప్రక్రియ జరుగుతోంది.

ఆన్‌లైన్‌లో టీటీడీ 2027 క్యాలెండర్లు, డైరీల బుకింగ్



తిరుపతి, ఆయుధం: నూతన సంవత్సరం 2027ను పురస్కరించుకొని తితిదే ప్రచురించిన క్యాలెండర్లు, డైరీలను భక్తులు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు సదుపాయం కల్పించారు. తితిదే అధికారిక వెబ్‌సైట్ ద్వారా వీటిని బుక్ చేసుకోవచ్చు. తిరుపతి, తిరుమల, తిరుచానూరులోని తితిదే ప్రచురణల విక్రయ విభాగానికి చెందిన 12 కేంద్రాల్లోనూ ఇవి అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్, హిమాయత్‌నగర్‌తో పాటు విజయవాడ, చెన్నై, వెల్లూరు, బెంగళూరు, దిల్లీ, ముంబయి నగరాల్లోని తితిదే సమాచార కేంద్రాల్లోనూ వీటిని విక్రయిస్తున్నారు. కాగా, 2027 సంవత్సరానికి సంబంధించిన తితిదే క్యాలెండర్లు, డైరీలను ముఖ్యమంత్రి చంద్రబాబు 2026 సెప్టెంబరు 7న ఆవిష్కరించగా.. అదే రోజు నుంచి విక్రయాలు ప్రారంభమయ్యాయి.



శ్రీశైలంలో కార్తిక మాసోత్సవాలు

- సామూహిక అభిషేకాలు రద్దు

శ్రీశైలం, ఆయుధం: ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో మంగళవారం నుంచి కార్తిక మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో నెలరోజుల పాటు గర్భాలయ, సామూహిక అభిషేకాలు రద్దు చేశారు. శని, ఆది, సోమవారాల్లో స్వామి వారి అలంకార దర్శనం, మంగళవారం నుంచి శుక్రవారం వరకు స్పర్శ దర్శనం చేసుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 24న ఆలయ ప్రాంగణంలో కోటి దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఈవో ఎం. శ్రీనివాసరావు తెలిపారు. యథావిధిగా ఆర్జిత హోమాలు జరుగుతాయన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

వరంగల్, ఆయుధం: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మమైదాన్ జంక్షన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కూరగాయలతో రేవంత్ రెడ్డి తయారు చేసిన చిత్రపటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం భారీ కేక్ కట్ చేసి మున్సిపల్ కార్మికులకు పేదలకు వెయ్యి మందికి దుప్పట్ల పంపిణీ చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ వరంగల్ తూర్పు నియోజకవర్గం లో దేవాలయాలలో ప్రత్యేక అర్చనలు, పూజలు మసీదులలో, చర్చిలలో ప్రార్థనలు చేశారు. రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఇందిరమ్మ లబ్ధిదారులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కత్తెర సాల వేణుగోపాల్, జారతి రమేష్, మహమ్మద్ ఫుర్ఖాన్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, బసవరాజు కుమార్, బాల్నే నురేష్, వనుకుల బాబు, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, సయ్యద్ వసీం, కురిమిళ్ళ సంపత్, క్యాతం రవీందర్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ధనలక్ష్మి, లావణ్య, జరీనా, పూర్ణ రాజమణి, నయీమ, జహీరా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబురాలు

వరంగల్, ఆయుధం: వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 21 వ డివిజన్ ఎల్కీనగర్‌లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లలో దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ మాట్లాడుతూ.. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు చాలా వరకు పూర్తయి ఇందిరమ్మ నివాసాలలో దీపావళి సంబరాలు ఘనంగా చేసుకుంటున్నారని అన్నారు. స్థానిక ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లలో మామిడాల వెంకట నాగలక్ష్మి, రాజు ఇంటిలో, అలాగే సంఘు ఇందిరా ఇంటిలో దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ కీర్తన, 21వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ సాయికుమార్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ ఫుర్ఖాన్, 21 డివిజన్ కాంగ్రెస్ నాయకులు మారేడు నరసయ్య, ఎండి. అఫ్జల్, ఎండి.రబ్బానీ, గోల్కొండ వెంకటేశ్వర్లు, కొమాకుల కుమారస్వామి, రెడ్డి మల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో పెరిగిన వాయు కాలుష్యం

దీపావళి ఎఫెక్ట్ ..

- **ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 160 పాయింట్లుగా నమోదు**



హైదరాబాద్, ఆయుధం: హైదరాబాద్ నగరంపై దీపావళి పండుగ ప్రభావం పడింది. పలుచోట్ల పెద్దఎత్తున బాణాసంచా కాల్చడంతో నగరంలో గాలి కాలుష్యం ఒక్కసారిగా పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో వాయు నాణ్యత మరింత పడిపోయింది. ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) 160 పాయింట్లుగా నమోదైంది. ఇది అనారోగ్యకరమైన సూచీ అని నిపుణులు చెబుతున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం!

వాయు కాలుష్యం వల్ల వెలువడిన సూక్ష్మధూళి కణాలు గాలిలో ఉంటాయి. వాటిని పీల్చినప్పుడు అని నేరుగా శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే కంటి ఆరోగ్యాన్నికూడా క్షీణించేలా చేస్తాయంటున్నారు. ఈ కణాలు ఊపిరితిత్తుల్లోకి వెళ్లి ఆస్తమా, గుండె జబ్బులకు కారణం అవుతాయని వివరిస్తున్నారు. వీటితోపాటు ఎలర్జీలు, కండ్ల కలకలకు దారితీస్తాయి. ముఖ్యంగా ఆస్తమా రోగులు, వృద్ధులకు ప్రమాదకరంగా మారుతుందని చెబుతున్నారు. వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఏక్యూఐ స్థాయిలు ఎలా ఉంటాయంటే?

గాలి నాణ్యతను అంచనా వేసేందుకు ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)ను)ను ఉపయోగిస్తారు.జీరో నుంచి 50 వరకు ఉంటే మంచి గాలిగా పరిగణిస్తారు. 51 100 వరకు ఉంటే సంతృప్తికరంగా, 101 నుంచి 200 వరకు మోస్తరుగా, 201 నుంచి 300 ఉంటే వరకు పేలవంగా, 301 నుంచి 400 వరకు అత్యంత పేలవంగా, 401 నుంచి 500 వరకు తీవ్రమైన కాలుష్యంగా వర్గీకరిస్తారు. ఈ లెక్కన హైదరాబాద్‌లో నమోదవుతున్న వాయు నాణ్యత ప్రజల ఆరోగ్యంపై స్వల్ప ప్రభావం చూపే అవకాశం ఉంది.

గాలిలో కాలుష్యాన్ని జీవ, భౌతిక, రసాయన రియాక్టివ్‌లను మూడు రకాలుగా పరిగణనలోకి తీసుకుని వాయు నాణ్యతను కొలుస్తారు. గాలిలో తేమ, బ్యాక్టీరియా, ఘన వ్యర్థాల నిర్వహణలన్నీ మొదటి రకంలోకే వస్తాయి. సూక్ష్మ ధూళి కణాలను రెండో రకంలోకి తీసుకుంటారు. రసాయన ప్రభావం కల్గించే కార్బన్ డయాక్సైడ్, సల్ఫర్, మిథనాల్, నైట్రోజన్ ఆక్సైడ్, బెంజిన్ తదితరాలను కెమికల్ రియాక్టివ్‌లో తీసుకుంటారు. ఇవన్నీ ప్రమాణాలను దాటినట్లయితే ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటివి సోకే ప్రమాదం ఉంటుంది.

కొత్త పాస్‌పోర్టు ఇవ్వండి.. బంగ్లాదేశ్‌కు హసీనా విజ్ఞప్తి

జాతీయం,ఆ యుధం: భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా స్వదేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కొత్త పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు జారీ చేయాలని ఆమె బంగ్లాదేశ్ (Bangladesh)ను అభ్యర్థించారు. ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని తన న్యాయవాది ద్వారా దిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌కు ఓ లేఖను ఈమెయిల్ చేశారు. హసీనా పార్టీ 'అవామీ లీగ్' ఈ విషయాన్ని ధ్రువీకరించింది. లండన్‌లోని మ్యాట్రిక్స్ ఛాంబర్స్‌లోని తన న్యాయ ప్రతినిధుల ద్వారా కూడా ఆమె బంగ్లాదేశ్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. హసీనా సమర్పించిన దరఖాస్తుల ప్రామాణికతను, ఈ విషయంలో చట్టపరమైన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని బంగ్లాదేశ్ హోం మంత్రి సలాహుద్దీన్ అహ్మద్ చెప్పినట్లు అధికారిక బీఎస్ఎస్ వార్తాసంస్థ తెలిపింది.

నిరుపేదల జీవితాల్లో ఇందిరమ్మ ఇండ్ల వెలుగులు

- **పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం**
- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





ఆత్మకూరు, ఆయుధం: ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపాలు వెలిగించి, మిఠాయిలు పంచుకుంటూ దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దశాబ్దాలుగా పేద ప్రజలు ఎదురుచూస్తున్న సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాయని, సొంతింటిలో దీపావళి పండుగ జరుపుకోవడం లబ్ధిదారులకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి పేదకుటుంబానికి ఆత్మగౌరవంతోకూడిన జీవనం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పొందిన లబ్ధిదారులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

పదేండ్లలో ఎట్లుండే.. మూడేండ్లలో ఎట్లున్నది?

(మొదటి పేజీ తరువాయి..)

పదేళ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో ఒక్క రోజైనా ఇలాంటి కరువు ఏర్పడిందా? నీ చేతిలో ప్రజలు పాలన పెట్టారు. పాలన చేతకాక నోరు విప్పితే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, నన్ను తిట్టడంతప్ప ఏం చేయకాదా?'' అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, మహారాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది కానీ srsp నీళ్లు చుక్క రాలేదు. కేసీఆర్ హయంలో కరువు మండలాలు లేవు.. అప్పుడు వరద నష్టం ఉండే. ఇప్పుడు కరవులో కొన్ని మండలాలనే ప్రకటించటం దుర్మార్గం. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఇస్తే పాలకుర్తిని ఎందుకు కరువు మండలంగా ప్రకటించావు.కరెంట్ పరిస్థితి ఏంటి....అప్పుడు 24గంటల కరెంట్ ఇచ్చారు. పోలీస్ లు లేకుండా ఊళ్లలోకి వస్తే.. ప్రజలను అడుగుదాం అన్నారు.

నాకు రాజకీయం వారసత్వంగా వచ్చిందని.. తాము భూస్వాములం అని ఎర్రబెల్లి వెల్లడించారు. ప్రింటింగ్ ప్రెస్ నడిపిస్తూ గోడల మీద రాతలు రాస్తూ.. కిరాయి కట్టలేక కోర్టు నోటీసులతో ఓనర్ ఖాళీ చేయించడం మర్చిపోయావా అని గుర్తు చేశారు. నీ బ్రోకర్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారు. ఇంకా మోసపోరు అని అన్నారు.

డబ్బు అంత కొడంగల్ లో పెడుతున్నావ్ అక్కడ కూడా ప్రజలు నిన్ను ఛీ కొట్టి తరుమాతారు జాగ్రత్త అని హెచ్చరించారు. సీఎం రేవంత్‌కు దొంగ సర్టిఫికెట్ లు దొంగ పనులు తప్ప ఏం తెలియదన్నారు. మేడిగడ్డ ను రిపేర్ చేసేందుకు మూడు నెలల్లో చేసి చూపెడుతాం అని హరీష్ రావు అంటే ఎందుకు అప్పజెప్పడం లేదన్నారు. ఇప్పటికైన రాష్ట్రం బాగు చెయ్యాలని సూచించారు. అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఎవరికి ఇష్టం వచ్చినప్పుడు వాళ్ళు గడ్డం పెంచుతారు తీసేస్తారు..అని నేను కూడా ముప్పై ఏండ్లు పెంచాను ఇప్పుడు మళ్ళీ పెంచుతున్నాను. అని ఎర్రబెల్లి స్పష్టం చేశారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నేతలకు పెద్దపీట

- **జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు**




వరంగల్, ఆయుధం: భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గంలో వరంగల్ జిల్లాకు చెందిన పలువురు క్రియాశీలక నాయకులకు కీలక పదవులు లభించాయి. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం మహేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధులుగా మార్టిన్ లూథర్ పోలేపాక, దామెర సదానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా గరిక మాధవి నియమితులయ్యారు. తమకు రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించినందుకు గాను నూతనంగా నియమితులైన వారు సోమవారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలకు వారు పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ వారికి శాలువాలు కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా దళిత సామాజిక వర్గాలలో బీజేపీ విధానాలను బలంగా తీసుకెళ్లడానికి నూతన పదాధికారులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎస్సీ మోర్చా కీలక పాత్ర పోషించాలన్నారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి నూతన పదాధికారులు ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాదాసు రాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, 14వ డివిజన్ నాయకులు జన్ను ఉదయ్ పాల్గొన్నారు.

ప్రజల వినతులపై పరిష్కార చర్యలు చేపట్టాలి

- **జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్.మహేందర్ జి, ఎం.సంపత్ రావు**



ములుగు, ఆయుధం: ప్రజావాణిలో అందిన ప్రజల వినతులను పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. అర్జీదారులు తెలిపిన సమస్యలను విని, వారి దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీలను సంబంధిత శాఖలవారీగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ అవసరమైన వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, తీసుకున్న చర్యల వివరాలను అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 19 అర్జీలు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 10, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 2, పింఛన్లకు సంబంధించి 2, ఉద్యోగానికి సంబంధించి ఒకటి, ఇతర సమస్యలపై 4 అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

- **మార్క్సిజమే మానవ సమస్యలకు పరిష్కారం**
- **ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**
- **అక్టోబర్ విప్లవ 109వ వార్షికోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ**



నర్సంపేట, ఆయుధం: భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడి విజయాన్ని సాధించిన రష్యన్ అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేసి, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ విప్లవ 109వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలో ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంగడి సెంటర్‌లోని అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, 1917లో రష్యాలో విజయవంతమైన అక్టోబర్ మహా విప్లవం ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజల విముక్తికి గొప్ప స్ఫూర్తినిచ్చిందన్నారు. నాటి పెట్టుబడిదారీ, భూస్వామ్య దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా మార్క్సిజాన్ని సరైన రీతిలో అన్వయించి సోషలిస్టు విప్లవాన్ని సాధించారని, అది ప్రపంచవ్యాప్తంగా సమసమాజ స్థాపనకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానాల దోపిడీకి వ్యతిరేకంగా సాగే పోరాటాలకు నేటికీ అక్టోబర్ విప్లవమే దిక్సూచిగా నిలుస్తోందని గుర్తుచేశారు. నిరంకుశ పాలన, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమసమాజ స్థాపన కోసం ఎర్రజెండా శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ చూపిన బాటలో, అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. చీలిపోయిన కమ్యూనిస్టు శక్తులను, సామాజిక శక్తులను ఐక్యం చేసేందుకు ఎంసిపిఐ(యు) నిరంతరం కృషి చేస్తుందని పెద్దారపు రమేష్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, వంగల రాగసుధ, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, ఎల్లబోయిన రాజు, డివిజన్ నాయకులు జన్ను రమేష్, అనుమల రమేష్, నాగెల్లి భాస్కర్, పకిడే చందర్ రావు, గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, గణిపాక బిందు, కళ్లేపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



బల్దియా లో ప్రజావాణి

- **ప్రజల నుండి వినతులు స్వీకరించిన అదనపు కమిషనర్, వింగ్ అధికారులు**
- **వివిధ విభాగాలకు చెందిన 34 విజ్ఞప్తుల స్వీకరణ**

వరంగల్, ఆయుధం: ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో ఇంచార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార నిమిత్తం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 14, ఇంజనీరింగ్ కు 11, హెల్త్ & శానిటేషన్ కు 5, నీటి సరఫరా కు 3, రెవెన్యూ విభాగానికి సంబంధించి 1 చొప్పున మొత్తం 34 వినతులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, సెక్రటరీ అనిల్ బాబు, పన్నుల అధికారి రామకృష్ణ, ఆరోగ్యాధికారి డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- **అదనపు కలెక్టర్ ఎన్. రవి**
- **హనుమకొండ కలెక్టరేట్, జిల్లా, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి**

హనుమకొండ, ఆయుధం: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్, హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై అందిన అర్జీలను అదనపు కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 అర్జీలు అందగా, ఆర్డీవో కార్యాలయాల్లో 6 అర్జీలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 అర్జీలు (మొత్తం అర్జీలు 84)అందాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ... ప్రజలు వివిధ సమస్యలపై అందించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో ఉండొద్దన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డిఆర్ డిఓ మేన శ్రీను, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చిన్న కంజర్లలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు



పఠాన్ చెరు, ఆయుధం: పఠాన్ చెరు మండలం చిన్న కంజర్లలో గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలసి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, కాటం శ్రీనివాస్, ఇంద్రేశం మున్సిపాలిటీ, చిన్న కంజర్ల 1వ వార్డు కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్, 18వ వార్డు సభ్యులు భూపాల్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు వద్దకు వెళ్లి నూతన గృహప్రవేశంతో పాటు, నూతన గృహాల్లో దీపావళి పండుగను లబ్ధిదారులతో కలిసి దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు పేదల ఆత్మగౌరవం, భరోసా కల్పించే చిరునామా అని అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాల ద్వారా చిరునవ్వును నింపడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, దిల్ ఆర్ కృష్ణ, నాగభూషణం, డీలర్లు, గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695